# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 18, జనవరి, 2015

పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులు ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. వైద సిబ్బంది కూడా మారుమూల ప్రాంతాల్లో తిరిగి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని, ఏ ఒక్క చిన్నారినీ విస్మరించవద్దని సూచించారు.

ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య, వైద్య శాఖ కార్యదర్శి సురేష్‌చంద్, జిహెచ్ఎంసి కమీషనర్ సోమేష్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ నిర్మల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆదివారం నాటి పల్స్‌పోలియో కార్యక్రమం ముగిసిన తర్వాత కూడా ఇంకా ఎవరైనా మిగిలిపోయి వుంటే, ఆ చిన్నారులకు సోమవారం పోలియో చుక్కలు వేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన వారిని గుర్తించాలని చెప్పారు. పార్లమెంటరీ కార్యదర్శి శ్రీనివాసగౌడ్, ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలచారి, వైద్య సంచాలకులు సాంబశివరావు తదితరులు కూడా పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం